**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది: 26.09.2017.**

# మూలా నక్షత్రం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ది.21.09.17 నుండి ది.30.09.17 వరకు జరిగే దసరా వేడుకలను పురస్కరించుకుని ది.27.09.17న మూల నక్షత్రం నాడు అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఈ రోజు ది.26.09.2017 అర్ధరాత్రి 11.00 గంట నుండి ది.27.09.2017 అర్ధరాత్రి 12.00 గంటల వరకు, ఈ క్రింది విధంగా ట్రాఫిక్‌ను మళ్ళించడం జరుగుతుంది.

**<u>ట్రాఫిక్ మళ్ళింపులు:</u>**

- ⋆ ఉండవల్లినుంచి – ప్రకాశం బ్యారేజ్ వైపు ఏవిదమైన వాహనములు అనుమతించబడవు.

- ⋆ కంట్రోల్ రూమ్ నుండి పాస్ ఉన్న వాహనాలను మాత్రమే ఫ్లైఓవర్ మీదుగా అనుమతించబడును. ఇతర ఏవాహనాలను అనుమతించబడవు.

- ⋆ ఆర్.టి.సి ఇన్ గేటునుండి ఏవిదమైన వాహనములు సీతమ్మవారి పాదాలవైపు అనుమతించబడవు.

- ⋆ గద్ద బొమ్మ నుండి ఏవిధమైన వాహనములు వినాయకుని గుడివైపు అనుమతించబడవు.

- ⋆ గొల్లపూడి – కుమ్మరిపాలెం నుండి వచ్చు ఏ వాహనాలను ఘాట్‌రోడ్డు వైపు అనుమతించబడవు.

నగర ప్రజలు, దసరా మహోత్సవాలకు విచ్చేసే భక్తులు మరియు వాహన చోధకులు పైన పేర్కొన్న సూచనలు పాటిస్తూ ఈ ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా మనవి చేస్తున్నాము.

--00--